# బెండ క్యాలెండర్

| | |
|---|---|
| జూన్ మొదటి వారం | - జనుము / జీలుగు - విత్తనాలు వేయవలెను<br>- భూమిని తడపవలెను<br>- జీవామృతం ఎకరానికి 200 లీటర్లు భూమికి అందించవలెను. |
| **పొలం చుట్టూ రక్షణ పంటగా జొన్న, మొక్కజొన్న, ఆముదం చెట్లు, బంతి చెట్లు వేయవలెను.** | |
| జూన్ రెండవ వారం | - భూమిని తడపడం |
| జూన్ మూడో వారం | - భూమిని తడిపిన తరువాత ఎకరానికి 4 కేజీల జీవన ఎరువులను (అజోస్పైర్లమ్, ఫాస్ఫోబాక్టీరియా, రైజోబియం) 100 కేజీల ఘనజీవామృతంతో కలిపి చల్లవలెను |
| జూలై 10 వ తేదీన | - మొత్తం పొలములో ఉన్న పచ్చిరొట్టను కలియదున్నవలెను. ప్రధాన పంట వేయక ముందు పచ్చిరొట్ట కుళ్ళుటకు 15 రోజులు సమయము ఇవ్వవలెను.<br>- ఎకరానికి 50 కేజీల వేపపొడి మరియు 40 కేజీల వేరుశెనగ లేదా నువ్వుల లేదా వేప గానుగ చెక్క నత్రజని పెరుగుటకు వెయ్యవలెను.<br>- ఎకరానికి 4 కేజీల ట్రైకోడెర్మా విరిడి తెగుళ్ళు ఆశించకుండా ఉండటానికి వెయ్యవలెను. |
| జూలై 13 వ తేదీన | - కాలువలు తీయవలెను |
| జూలై 14 వ తేదీన | - విత్తనములను తప్పని సరిగా బీజామృతంతో శుభ్రపరచుకొనవలెను |
| జూలై 15 వ తేదీన | - బెండ విత్తనములను 1 అడుగుకు మూడు విత్తనములు పెట్టవలెను |

**అంతర పంటలు లేదా ఎర పంటలు**

పొలం మధ్యలో బంతిపూలు, కంది, ఆముదం, అలసందలు, పెసలు వేయవలెను.

**ఈ అంతర పంటలు పురుగులను అదుపులో ఉంచటమే కాకుండా రెండవ పంటగా దిగుబడి వచ్చి ఖర్చులకు ఉపయోగపడుతుంది.**

| | |
|---|---|
| **జూలై 30 వ తేదీన**<br>(మొక్క నాటిన 15 రోజుల తరువాత) | - జీవామృతం ఎకరానికి 200 లీటర్లు తేమగా ఉండగా పోయవలెను. |
| **ఆగష్టు మొదటి వారం**<br>(మొక్క నాటిన 22 రోజుల తరువాత) | - 100 లీటర్ల నీటిలో 5 లీటర్ల జీవామృతం కలిపి పిచికారి చేయవలెను. |
| **ఆగష్టురెండో వారం**<br>(మొక్క నాటిన 29 రోజుల తరువాత) | - 200 ఎమ్.ఎల్. ఫిష్ ఎమైనో ఆమ్లాన్ని + 100 లీటర్ల నీటితో కలిపి ఎకరానికి పిచికారి చేయవలెను |
| **పొలాన్ని క్రిమి కీటకాల నుండి రక్షించుకోవడానికి ఈ క్రింది వాటిని ఏర్పాటు చేసుకోవాలి.**<br>**ఎకరానికి** | **- 6 పక్షి స్థావరాలు**<br>**- 10 పసుపు రంగు జిగురు పేట్లు లేదా డబ్బాలు పెట్టవలెను**<br>**- 4 సోలార్ క్రమి సంహారక దీపాలు** |
| **ఆగష్టు మూడో వారం**<br>(మొక్క నాటిన 36 రోజుల తరువాత) | - 10 లీటర్ల జీవామృతం + 4 1/2 లీటర్ల పంచగావ్యంతో కలిపి పిచికారి చేయవలెను |
| **ఆగష్టు నాల్గో వారం**<br>(మొక్క నాటిన 43 రోజుల తరువాత) | - 100 ఎమ్.ఎల్. నిమ్మరసం + ఎగ్ ఎమైనో ఆమ్లాని + 150 లీటర్ల నీటితో కలిపి చల్లవలెను |
| **సెప్టెంబర్ మొదటివారం**<br>(మొక్క నాటిన 50 రోజుల తరువాత) | - ఎకరానికి 200 లీటర్ల నీమాస్త్రం పిచికారీ చేయాలి |

| | |
|---|---|
| **సెప్టెంబర్ 2 వ వారం**<br>(మొక్క నాటిన 57 రోజుల తరువాత) | - 6 లీటర్ల దశపర్ణిక కషాయం + 200 లీటర్ల నీటితో కలిపి ఎకరానికి పిచికారి చేయవలెను |
| **సెప్టెంబర్ మూడవ వారం**<br>(మొక్క నాటిన 64 రోజుల తరువాత) | - 3 లీటర్ల అగ్నిహాస్త్రం + 200 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేయవలెను<br>మరియు<br>- 3 లీటర్ల బ్రహ్మాస్త్రం + 200 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేయవలెను. |
| **అక్టోబర్ మొదటి వారం**<br>(మొక్క నాటిన 78 రోజుల తరువాత) | - 6 లీటర్ల దశపర్ణిక కషాయం + 200 లీటర్ల నీటితో కలిపి ఎకరానికి పిచికారి చేయవలెను |
| **అక్టోబర్ 2 వ వారం**<br>(మొక్క నాటిన 85 రోజుల తరువాత) | - పిందెల కాయడం మొదలవుతుంది. |
| **అక్టోబర్ 3 వ వారం**<br>(మొక్క నాటిన 92 రోజుల తరువాత) | - కాపు రావడం మొదలవుతుంది |
| వారం వారం ఈ క్రింది వాటిలో ఏదో ఒక కషాయం తప్పని సరిగా పిచికారి చేయవలెను<br>1. అగ్నిహాస్త్రం<br>2 బ్రహ్మాస్త్రం<br>3 దశపర్ణికషాయం<br>4 నీమాస్త్రం<br>5 వేపనూనె గాని పిచికారీ చేయవలెను | |
| మల్చింగ్ | - వేప / గ్లిరిసీడియా కొమ్మలు, కొబ్బరి పొట్టు సాళ్ళలో వేయాలి<br>- కలుపు రాకుండా<br>- వచ్చిన కలుపును - మెషిన్‌తో కట్ చేసి, అక్కడే వేయాలి |

**గమనిక : పైన తెలిపిన కోడి గుడ్డు ఎమైనా ఆమ్లాలు, నిమ్మరసం ఆమ్లాలు, జీవామృతం, బీజామృతం, తయారు చేసుకొను విధానాన్ని 'నోఫా' వారి 'కరదీపిక'లో చూడవచ్చు.**

**ఈ క్రింది తెలపబడిన కషాయాలు మొక్కలపై పిచికారీ చేయుడానికి ముందుగా తయారు చేసుకొని ఉంచుకొనవలెను**

*బీజామృతం తయారు చేసుకోవడానికి 2 రోజులు పడుతుంది.*

*జీవామృతం తయారు చేసుకోవడానికి 2 రోజులు పడుతుంది.*

*నీమాస్త్రం తయారు చేసుకోవడానికి 3 రోజులు పడుతుంది.*

*బ్రహ్మాస్త్ర తయారు చేసుకోవడానికి 3 రోజులు పడుతుంది.*

*అగ్నిఅస్త్రంతయారు చేసుకోవడానికి 3 రోజులు పడుతుంది.*

*దశపర్ణికషాయం తయారు చేసుకోవడానికి 3 రోజులు పడుతుంది.*

*కోడిగ్రుడ్లు, నిమ్మరసం ద్రావణం తయారు చేసుకోవడానికి 3 రోజులు పడుతుంది.*